ప్రజాశక్తి

సోమవారం 9 డిసెంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

అభివృద్ధిని పాలకులే అడ్డుకున్నారు..

- వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి
- సిపిఎం పల్నాడు జిల్లా మహాసభ డిమాండ్
- ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిసిన మహాసభ
- పలు ప్రజా సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాలు ఆమోదం
- నూతన కార్యదర్శిగా గుంటూరు విజయ్‌కుమార్ తిరిగి ఎన్నిక

నూతన కమిటీ

మహాసభలో సిపిఎం పల్నాడు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా గుంటూరు విజయ్‌కుమార్ తిరిగి ఎన్నికయ్యారు. కార్యదర్శివర్గ సభ్యులుగా వై.రాధాకష్ణ, అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, ఎస్.ఆంజనేయులు నాయక్, ఏపూరి గోపాలరావు, గంజిమాల రవిబాబు తిరిగి ఎన్నికయ్యారు.

గుంటూరు విజయ్‌కుమార్

వీరితోపాటు మరో 12 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. వీరిలో డి.శివకుమారి, ధరణికోట విమల, గుంటూరు మల్లేశ్వరి, గుంటుపల్లి బాలకృష్ణ, పెండ్యాల మహేష్, బండ్ల మహేష్, కె.తాత్విక్, తాళ్లూరి పెద్దిరాజు, బొంకూరి వెంకటేశ్వర్లు, గాదిమళ్ల పిచ్చారావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు, తిమ్మిశెట్టి హనుమంతరావు ఉన్నారు.

కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, ఎస్.ఆంజనేయులు నాయక్, ఏపూరి గోపాలరావు, జి.రవిబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సహజ వనరులు పుష్కలంగా ఉన్న పల్నాడు అభివృద్ధిని పాలకులే అడ్డుకున్నారని, వనరుల దోపిడి, ఫ్యాక్షన్ గొడవలు, కల్తీ వ్యాపారానికి అడ్డాగా మార్చారని సిపిఎం నాయకులు మండిపడ్డారు. పల్నాడు జిల్లా అభివృద్ధికి ఇప్పటికైనా చిత్తశుద్ధితో పని చేయాలని, ఇందులో భాగంగా పాడి పరిశ్రమ, వ్యవసాయ రంగం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ప్రకాష్‌నగర్ షాదీఖానాలో (జమడ్లమూడి లింగారావు నగర్, బొల్లు శంకరరావు ప్రాంగణం) మూడ్రోజులుగా నిర్వహిస్తున్న సిపిఎం పల్నాడు జిల్లా మహాసభ ఉత్సాహపూర్తి వాతావరణంలో ఆదివారం ముగిసింది. పల్నాడు జిల్లా వెనకబాటుతనానికి కారణాలు, సమగ్రాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించిన మహాసభ పలు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాలను ఆమోదించింది.

డి.విమల, ఎస్.ఆంజనేయులు నాయక్, టి.హనుమంతరావు అధ్యక్షతవర్గంగా వ్యవహరించిన సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల పల్నాడు జిల్లా అన్ని విధాలుగా వెనుకబాటుతనానికి గురైందని, ఈ నేపథ్యంలో పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ తరపున సదస్సులు ఏర్పాటు చేసి పల్నాడు సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. జిల్లాలో అక్షరాస్యత 60 శాతం ఉంటే వాస్తవ పల్నాడు ప్రాంతమైన 10 మండలాల్లో 56 శాతం అక్షరాస్యత ఉండడం

▶ 2లో

చిలకలూరిపేటలో సామాజిక పింఛన్ల పంపిణీ (ఫైల్)

పింఛన్ల వడపోతకు కసరత్తు

- పైలట్ ప్రాజెక్టుగా రెండు గ్రామాల ఎంపిక
- ఉప్పలపాడు-1,కంభంపాడు-2 సచివాలయాలలో పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సామాజిక పింఛన్లలో అనర్హుల ఏరివేత పేరుతో వడపోతకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఒక్కో జిల్లాలో ఒక్కో గ్రామంలో సామాజిక పింఛన్ల పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించింది. సోమవారం నుంచి పింఛన్ల పరిశీలన జరగనుంది. ఈ మేరకు గుంటూరు జిల్లాలోని పెదకాకాని మండలం ఉప్పలపాడు సచివాలయం-1 పరిధిలో ఉన్న 438 మంది, పల్నాడు జిల్లా మాచర్ల మండలం కంభంపాడు-2 సచివాలయం పరిధిలోని 505 మంది లబ్ధిదారులను పరిశీలించాలని ఆదేశాలు వచ్చాయి. తనిఖీలకు స్థానిక అధికారులు కాకుండా పక్క మండలాలకు చెందిన అధికారులను ఎంపిక చేశారు. ఒక్కో తనిఖీ బృందంలో 40 మంది వరకు సిబ్బంది ఉంటారు. మొత్తంగా పింఛన్ల సంఖ్య కుదింపునకు మాత్రం మౌఖిక ఆదేశాలు అందాయి.

గుంటూరు జిల్లాలో గత నెల 30న విడుదల చేసిన జాబితా ప్రకారం 2,54,610 మంది లబ్ధిదారులున్నారు. పల్నాడు జిల్లాలో 2,74,209 మందికి గత నెల 30న పింఛన్ సొమ్ము విడుదల చేశారు. గత మార్చి 31 నాటికి వైసిపి ప్రభుత్వ హయాంలో గుంటూరు జిల్లాలో 2,61,598 మంది పింఛను దారులు ఉండగా పల్నాడు జిల్లాలో 2,83,119 మంది లబ్ధిదారులు ఉన్నారు. వేర్వేరు కారణాల వల్ల ఈ సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఇప్పటికే పలువురు అనర్హులు పింఛన్లు పొందుతున్నారని ప్రభుత్వానికి

▶ 2లో

వడ్డీ వేధింపులతో ఆత్మహత్యాయత్నం

తల్లీకూతుళ్లను కాపాడిన మాచర్ల రూరల్ పోలీసులు

బాధిత తల్లీకూతుళ్లతో మాట్లాడుతున్న రూరల్ ఎస్ఐ నారాయణ

ప్రజాశక్తి- మాచర్ల

వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక తల్లికూతుర్లు కాల్వలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పపడ్డారు. సమాచారం అందుకున్న మాచర్ల రూరల్ ఎస్ నారాయణ సంఘటన స్థలానికి వెళ్ళి వారికి కాపాడిన సంఘటన మాచర్ల మండలంలో కంభంపాడు గ్రామ శివారు వద్ద ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందనని తోట మంగమ్మ, అనురాధలు తల్లికూతర్లు వీరు కొంత కాలం క్రితం కుటుంబ అవసరాల నిమిత్తం అదే గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద బంగారం తనఖా పెట్టి రూ. 2లక్షలు అప్పు తీసుకున్నారు. తోట మంగమ్మ కుమార్తె అనూరాధ తండ్రికి ఇష్టంలేని పెళ్ళి చేసుకోవటంతో, తండ్రి కుమారుడుతో కలసి వీరిని వదిలివేసి వేరే చోటుకు వెళ్ళిపోయాడు. అనూరాధ భర్త కూడా ఉపాధి నిమిత్తం వేరే చోట ఉంటున్నాడు. మంగమ్మ, అనూరాధ గండ్లపాడులోనే ఉంటూ కూలీ పనులు

▶ 2లో

విద్యుత్ భారాలపై బిల్లులతో నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

ఇందన సర్దుబాటు చార్జీలు, ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై మోపిన విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు డిమాండ్ చేశారు. విద్యుత్ అదనపు భారాలను నిరసిస్తూ ఆదివారం స్థానిక 41వ డివిజన్, పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో ప్రజలు విద్యుత్ బిల్లులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ గతప్రభుత్వం అదనపు భారాలు మోపినందుకు ప్రజలు తిరస్కరించారని, కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందన్నారు. నంబర్‌లో రూ.6072 కోట్లు పెంచిందని, రాబోయే జనవరి నుండి రూ.9,414 కోట్లు పెంచబోతుందన్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని వాగ్దానం చేసి, ఇప్పుడు అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రధాని మోడీ మిత్రుడు అదానితో స్మార్ట్‌మీటర్ల ఒప్పందం చేసుకుందని, ఈస్మార్ట్ మీటర్లకు ఒక్కొక్కరి నుండి రూ.10 వేల వరకూ ప్రజల నుండి వసూలు చేస్తారన్నారు. స్మార్ట్ మీటర్లకు ముందుగానే రీఛార్జ్ చేసుకోవాలని, రీఛార్జ్ అయిపోతే విద్యుత్ సరఫరా ఆగిపోతుందన్నారు. రాత్రి వినియోగించే విద్యుత్‌కు అధికంగా ఛార్జీలు వసూలు చేస్తారన్నారు. ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని పిలుపునిచ్చిన నారా లోకేష్ ఇప్పుడు స్మార్ట్‌మీటర్లను

కరెంటు బిల్లులతో నిరసన తెలియజేస్తున్న ప్రజలు

▶ 2లో

పించన్ల వడపోతకు కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదులు చేరాయి. వికలాంగుల్లో 40 శాతం నమోదు చేయించుకుని ఎక్కువ మంది పింఛన్లు పొందుతున్నారనే ఫిర్యాదులపై విచారణ జరుగుతోంది. కనీసం 60 శాతం వైకల్యం ఉంటేనే పింఛన్లు ఇవ్వాలన్న నిబంధన తేవాలని ప్రభుత్వానికి కొంత మంది అధికారులు సూచించినట్టు తెలిసింది. అంతేగాక పలువురు పింఛను దారులు ఉద్యోగాలు చేసుకుంటూ పింఛన్లు పొందుతున్నారని వీరి జాబితాను పరిశీలించాలని నిర్ణయించినట్టు తెలిసింది. 50 శాతం వైకల్యం తక్కువగా ఉన్న వారికి మరోసారి సదరం ధ్రువపత్రం పొందాలని లబ్ధిదారులకు సూచించనున్నట్టు తెలిసింది. వితంతువులు కొంత మంది మళ్లీ వివాహం చేసుకుని పింఛన్లు పొందుతున్నారని, భర్తను వదిలివేసినట్టు ఒంటరి మహిళలు కూడా కొంత మంది అనర్హులు ఉన్నారని అధికారులు అంతర్గత పరిశీలనలో వెల్లడయిందని తెలిసింది. ఒంటరి మహిళలు అంటే 50 ఏళ్లు దాటిన అవివాహితులు లేదా పునర్ వివాహం చేసుకోని విడాకులు తీసుకున్న వారు మాత్రమేనేని అధికారులు చెబుతున్నారు. వృద్ధులకు సంబంధించి కూడా 60 ఏళ్లు లేకుండానే ఆధార్ కార్డులో 60 ఏళ్లు నమోదు చేయించుకుని పింఛన్లు తీసుకుంటున్నారని వీరిపైనా పరిశీలన జరుగుతుందని చెబుతున్నారు. డప్పుకళాకారులుగా ఉన్న వారు ఈ వృత్తి చేయకుండా వేర్వేరు ప్రాంతాల్లో ఇతర వృత్తుల్లో ఉన్నారని వీరిపై కూడా ఇప్పటికే పరిశీలన జరిగిందంటున్నారు. సమాచార పౌరసంబంధశాఖ ఆధ్వర్యంలో కళాకారుల పింఛన్ల ఎంపికలో కూడా కొన్ని తప్పులు జరిగినట్టు అధికారులు నిర్వహించిన అంతర్గత పరిశీలనలో వెల్లడయింది.

విద్యుత్ భారాలపై బిల్లులతో నిరసన

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగిస్తున్నారన్నారు. అదానీతో సోలార్ విద్యుత్ ఒప్పందం చేసుకుందని, ఈ ఒప్పందం చేసుకున్నందుకుగాను గత ప్రభుత్వంలోలో రూ.1,750 కోట్లు లంచం ఇచ్చినట్లు అమెరికా కోర్టుల్లో కేసు నమోదు అయిందన్నారు. అదానితో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పుచ్చలపల్లి సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి గోనె లూథర్‌పాల్, నాయకులు ఆది నికల్సన్, సీపాన పద్మనాభుడు, ప్రభుదాస్, గాలీబ్ బీ, తరుణ్ పాల్గొన్నారు.

వడ్డీ వేధింపులతో ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంటున్నారు. బంగారం తనఖా పెట్టిన సమయంలోనే ఆ వ్యాపారికి ప్రామిసరీ నోట్లు కూడా రాసిచ్చారు. ఆర్థిక ఇబ్బందులు వలన ఆ బంగారాన్ని విడిపించుకోలేక పోవటంతో, ఆ వడ్డీ వ్యాపారి నోట్ల కాలం ముగుస్తుందని, తిరిగి రాయాలని వత్తిడి చేశాడు. దాంతో మనస్థాపానికి గురైన తల్లికూతుర్లు మాచర్ల మండలం కంభంపాడు శివారులో వున్న నాగార్జునసాగర్ కుడికాలువ లో దూకి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని కాల్వ వద్దకు చేరుకున్నారు. వీరు కాల్వ వద్ద అనుమానస్పందంగా కనపడటంతో అదిగమనించిన గ్రామస్తులు డయిల్ 100కు కాల్ చేసి చెప్పారు. మాచర్ల రూరల్ ఎస్ఐ నారాయణ వెంటనే తన సిబ్బందితో సాగర్ కుడి కాలువ వద్దకు చేరుకుని అక్కడ గల గ్రామస్తుల సహాయంతో ఆత్మహత్య ప్రయత్నంలో ఉన్న వారిద్దరిని కాపాడి, కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి బంధువులకు అప్పగించారు.

సిసి రోడ్ల నిర్మాణానికి కృషి

ప్రజాశక్తి - పెదకూరపాడు

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి కషి చేస్తానని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ హామీ ఇచ్చారు. ఆదివారం పెదకూరపాడులో 50 లక్షల రూపాయలతో నిర్మితమవుతున్న సిమెంట్ రోడ్లను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రమేష్, నాయకులు బెల్లంకొండ గోపాలరావు ముంతాజ్ పాల్గొన్నారు.

అభివృద్ధిని పాలకులే అడ్డుకున్నారు..

(మొదటి పేజీ తరువాయి)

బాధాకరమన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వెయ్యి మంది విద్యార్థులున్న జెడ్‌పి పాఠశాలు పల్నాడులో మినహా మరెక్కడా లేవని, అయినా పల్నాడులో ఉపాధ్యాయుల కొరత ఉండడం ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని చెప్పారు. 2010లో అప్పటి ముఖ్యమంత్రి కె.రోశయ్య మాచర్ల ప్రాంతంలో మిర్చి యార్డు నిర్మాణానికి, యడ్లపాడు టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారని, శిలాఫలకాలు శిథిలావస్థకు చేరినా వాటి ఊసే లేదని విమర్శించారు. పల్నాడు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనువైన భూములు, వనరులు పుష్కలంగా ఉన్నాయని, ఇటువంటి పరిస్థితులలో మిర్చి ఎక్స్‌పోర్ట్ జోన్, విమానాశ్రయం, ఫార్మాస్యూటికల్స్ హబ్, ఎలక్ట్రానిక్స్, ఐటి పరిశ్రమల ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లా కేంద్రంలో పిజి సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. వరికపూడిశెల ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం ద్వారా పల్నాడు జిల్లా సమగ్రాభివద్ధి సాధ్యపడుతుందని చెప్పారు.

మహాసభ ముగింపు సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ గత వైసిపి, ప్రస్తుత కూటమి ప్రభుత్వ విధానాలు రాష్ట్రాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయని పల్నాడు జిల్లా దశాబ్ధాలుగా పాలకుల నిర్లక్ష్యానికి గురైందని, కరువు, నిరుద్యోగం, అభివృద్ధి లేమి, వ్యవసాయ సంక్షోభం వంటివి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాక ఫలితాలని విమర్శించారు. వెనుకబడిన పల్నాడు జిల్లాలు అభివృద్ధి సాధించాలంటే వామపక్ష, అభ్యుదయ శక్తులకు ప్రజలు మద్దతు తెలిపాలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, కె.హరికిషోర్ మాట్లాడుతూ పల్నాడులో పాడి పరిశ్రమ, వ్యవసాయ రంగం అభివృద్ధికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. సామాన్య ప్రజల జీవన ఖరీదవుతోందని, నిత్యావసర ధరలు రోజురోజుకూ ఆకాశాన్ని అంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా పంచదార, కందిపప్పు బియ్యం తక్కువ ధరలకే ఇస్తామని ప్రచారం చేస్తున్నా క్షేత్రస్థాయిలో అమలు లేదని, అవన్నీ నల్లబజారుకు తరలుతున్నాయని విమర్శించారు.

పలు తీర్మానాలు ఆమోదం

వివిధ రంగాల ప్రజలు, కార్మికులు, చిరుద్యోగులు, ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభ సుదీర్ఘంగా చర్చించింది. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలను డిమాండ్ చేస్తూ తీర్మానాలను ఆమోదించింది. పల్నాడు జిల్లాకు కీలకమైన వరికపూడిసెల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని మహాసభ డిమాండ్ చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో 1.25 లక్షల ఎకరాలకు సాగు నీరు, 100 గ్రామాలకు త్రాగు నీరు అందుతుందని, దీనిపై పాలక పార్టీలు దశాబ్ధాలుగా ఎన్నికల హామీగా ఇస్తూ మోసం చేస్తూనే ఉన్నాయని మహాసభ మండిపడింది. ఇకనైనా చిత్తశుద్ధి ప్రదర్శించి పనులు చేపట్టాలని కోరింది. పల్నాడు జిల్లాలో 43 శాతం భూములకు మాత్రమే సాగు నీటి వసతి ఉందని, సాగు భూమి మొత్తానికి కనీసం ఒక పంటకైనా నీటి వసతి కల్పించాలని మహాసభ కోరింది. సిమెంట్ ఫ్యాక్టరీల కోసం తీసుకున్న భూముల్లో పరిశ్రమలు నిర్మించాలని, లేదా ఆ భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని కోరుతూ తీర్మానించింది. దుర్గి మిర్చి యార్డులో కొనుగోలు ప్రారంబించాలని, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణాలకు ప్రభుత్వం రాయితీలిచ్చి ప్రోత్సహించాలని, యువతకు ఉపాధి అవకాశాలను పెంచాలని, జిల్లాలో ఉన్న వనరులను ఉపయోగంలో పెట్టాలని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, పంటలకు మద్దతు ధర కల్పించాలని మహాసభ డిమాండ్ చేసింది. స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు, భౌతికదాడులను వెంటనే ఆపాలని, అన్నదాత సుఖీభవ పథకాన్ని భూమి లేని కౌలురైతులకు ప్రకటించి తక్షణమే రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్ చార్జీలను రద్దు చేయాలని కోరింది. కనీస వేతనాలను పెంచాలని, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, మహిళలపై హింస, దౌర్జన్యాలు, అత్యాచారాలను నిరోధించాలని, మద్యం విక్రయాలపై నియంత్రణ విధించాలని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకూ వర్తిపంజేయడంతోపాటు వేతనాలు పెంచాలని, ఏడాదికి 200 రోజులు పని గ్యారెంటీ కల్పించాలని, బకాయిలు చెల్లించాలని, ఈ చట్టం అమలుకు నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలను మహాసభ ఆమోదిచ్చింది. దళితులపై దాడులు అరికట్టాలని, వివక్షతపై చర్యలు తీసుకోవాలని, సబ్ ప్లాన్ నిదులను దళితులకే ఖర్చు చేయాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌లు అమలు చేయాలని, ప్రభుత్వ ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ మహాసభ చేస్తూ తీర్మానించింది. పెరిగిన ధనలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలని మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు తీర్మానాలను ఆమోదించింది. మహాసభ విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మహాసభ కృతజ్ఞతలు తెలిపింది.

వరికపూడిసెల ప్రాజెక్టుపై తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న సీనియర్ నాయకులు గద్దె చలమయ్య

అలరించిన ఘంటసాల స్వరాభిషేకం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి వేడుకలను తెనాలిలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెనాలి రామకష్ణ కవి కళాక్షేత్రంలో ఘంటసాల పేరిట నిర్వహించిన స్వరాభిషేకం కార్యక్రమం శ్రోతలను ఎంతగానో ఆలరించింది. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పురుషోత్తమరావు, తెనాలి వారాహి బజాజ్ అధినేత తటవర్తి శ్రీనివాసరావు, సిని మాటల రచయిత బుర్ర సాయి మాదవ్ తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. నత్యగురువు వెంకటలక్ష్మి నేతత్వంలో చిన్నారులతో నిర్వహించిన కూచిపూడి నిత్య ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. హైదరాబాద్ మ్యూజిక్ స్టూడియో అధినేత, బుల్లెట్టు బండి మ్యూజిక్ ఫేమ్ ఎస్కె బాజీ ను మాటలు రచయిత బుర్ర సాయి మాధవ్ సత్కరించారు. కార్యక్రమంలో ఒంగోలుకు చెందిన మండల శ్రీనివాసరావు, చెన్నై నుంచి వచ్చిన జొన్నలగడ్డ సోమయాజులు, హైదరాబాద్ వక్త శివరామకష్ణ గుప్తా కూచిపూడి వాసి పురిగడ్డ రామచంద్రరావు ఘంటసాల సినీ ప్రస్తావాన్ని ప్రసంగించారు. ఘంటసాల అభిమాన సంఘం తెనాలి అధ్యక్షులు పొన్నపల్లి గోపాలకష్ణమూర్తి స్వాగతోపన్యాసం చేస్తూ ఘంటసాల కార్యక్రమాల వివరాలను విశదీకరించారు. అనంతరం ఘంటసాల స్వరపరిచిన పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాల్లోని యుగళ గీతాలను ఆలపించి సమ్మోహనపరిచారు. సైదా ఆర్కెస్ట్రా ఘంటసాల పాటలకు సంగీతం సమకూర్చారు. సంస్థ కోశాధికారి పొన్నూరు పెద్ద బసవయ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించగా, కార్యదర్శి జి నాగ సుధాకర్ వందన సమర్పణ చేశారు.

ఎంఎంఎం మ్యూజిక్ స్టూడియో అధినేత ఎస్కె బాజిని సన్మానిస్తున్న బుర్రా సాయి మాధవ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 2086/2024/ఇ1
నిట్ నెం.44/జె.టి.ఓ/2024-25 **తేది: 07.12.2024**

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ-సాధారణ నిధుల క్రింద మరియు 15వ ఆర్థిం సంఘం నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తం పనులు: 13 **అంచనా వ్యయం: రూ.92.68 లక్షలు**

పని నెం: 01 నుండి 13 వరకు:
1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేది: ది.09.12.2024 ఉదయం గం.11.00ని ల నుండి

పని నెం:08 కు:
2. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేది: ది.12.12.2024 ఉదయం గం.11.00ని ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరుచు తేది: ది.12.12.2024 మధ్యాహ్నము గం.02.00ని లకు

పని నెం: 01.02.03.04.05.06.07.09.10.11.12 మరియు 13 లకు:
4. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేది: ది.16.12.2024 ఉదయం గం.11.00ని ల వరకు
5. ప్రైస్ బిడ్ తెరుచు తేది: ది.16.12.2024 మధ్యాహ్నము గం.02.00ని లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్: https://www.apeprocurement.gov.in లో చూడగలరు.

సం/- కమీషనర్,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

కంటి సమస్యలను అశ్రద్ధచేయొద్దు

అవగాహన ఆధ్వర్యంలో ఆరోగ్య సభలో డాక్టర్ గణేషుని రాజేష్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో ఆదివారం కంటి సమస్యలపై జరిగిన ఆరోగ్య సభలో ప్రముఖ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ గణేషుని రాజేష్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ మానవ శరీరంలో కన్ను చాలా ముఖ్యమైన అవయవం అని, కళ్లు కనిపించకపోతే మనిషి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. సాధారణంగా కంటికి సంబంధించిన వచ్చే సమస్యలు చత్వారం గురించి మాట్లాడుతూ ఈ సమస్య సాధారణంగా 40 సంవత్సరాలు పైబడిన వారిలో చూస్తామన్నారు. ఐతే ఇటీవల చిన్నపిల్లలలో కూడా దృష్టిలోపం సమస్య పెరుగుతుందన్నారు. పౌష్టికాహారలోపం ఇందుకు కారణం అన్నారు. ఈచత్వారం విషయంలో ఆప్తమాలజిస్టను సంప్రదిస్తే పరీక్షలు చేసి కళ్ళజోడును ఇస్తారన్నారు. నీటికాసుల సమస్యలో దెబ్బతిన్న కంటి చూపు తిరిగి రాదని, నీటికాసుల సమస్య వంశపారంపర్య వల్ల గానీ, షుగర్, బిపి, సిగరెట్ అలవాట్ల వల్ల కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. నీటికాశుల సమస్య ఒక్కోసారి కంటిశుక్లం వల్ల కూడా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కొంతమంది ఆస్తమాకు సంబంధించిన వాడే మందులలో స్టెరాయిడ్స్ ఉండటం వల్ల కూడా నీటి కాసుల సమస్య వస్తుందన్నారు. ఈసమస్య పెరుగుతున్న కొద్దీ మనకు పక్క చూపు నెమ్మదిగా తగ్గుతుంటుందని, ఈ సమస్యకు పెద్దగా లక్షణాలు ముందుగా కనపడక పోయినా షుగర్, బిపి సమస్యలు ఉన్నవారు సంవత్సరానికి ఒకసారి ఆప్తమాలజిస్టను సంప్రదించి పరీక్ష చేయించుకుంటే నీటికాసులు సమస్య ఏదశలో ఉందో తెలుస్తుందని అన్నారు. తొలి దశలో గుర్తిస్తే పెరగకుండా జాగ్రత్త పడే అవకాశం ఉందన్నారు. కంటి శుక్లంకి ప్రస్తుత రోజుల్లో అధునాతన వైద్యం అందుబాటులో ఉందని, దాని గురించి పెద్దగా భయపడవలసిన అవసరం లేదని అన్నారు. కంటిలో పొర ఏర్పడినందువల్ల శుక్లం వస్తుందని, దీనికి ఆపరేషన్ పరిష్కారం అన్నారు. ఈ ఆపరేషన్ చేయించుకున్న కొద్ది గంటలలోనే మన రోజువారి కార్యక్రమాలు యథావిధిగా కొనసాగించవచ్చన్నారు. ఆపరేషన్ తర్వాత కొన్ని రోజులు కొన్ని జాగ్రత్తలు, దుమ్ములోకి వెళ్లకుండా ఉండటం, తలస్నానం చేయకుండా ఉండటం వంటివి పాటిస్తే సరిపోతుందన్నారు. షుగర్ వ్యాధి వల్ల కూడా రెటీనా పొర దెబ్బతిని చూపు తగ్గే అవకాశం ఉన్నదన్నారు. కావున షుగర్ ఉన్న వారు షుగర్ పరీక్షలతో పాటు, కంటి పరీక్షలు కూడా చేయించుకోవాలన్నారు. తర్వాత నేత్రదానం గురించి వివరించారు. అనంతరం డాక్టర్ రాజేష్‌ను అవగాహన సభ్యులు ఘనంగా సత్కరించారు. సభకు టీవీ సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, విశ్రాంత అధ్యాపకుడు రామచంద్రరావు, సిరసపల్లి కష్ణారావు, వెంకటరత్నం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ రాజేష్

12వ వేతన సవరణ కమిషన్‌ను నియమించాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం 12వ వేతన సవరణ కమిషన్‌ను వెంటనే నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా కోరారు. ఆదివారం గుంటూరులో జరిగిన అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11వ వేతన సవరణ కమిటీ ముగిసి 18 నెలలు అయ్యిందని, ఇప్పటి వరకూ ప్రభుత్వం పిఆర్‌సి కమిటీని నియమించకపోవటం శోచనీయం అని అన్నారు. నూతన పిఆర్‌సి ఇచ్చేలోగా ఉద్యోగ, ఉపాధ్యాయ , పెన్షనర్లకు 28 శాతం ఐఆర్ ఇవ్వాలన్నారు. అలాగే ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం రెండేళ్ల నుండి ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన డిఎ బకాయిలు జిపిఎఫ్‌లు , సరెండర్ లీవులు, ఏపీజిఎల్ఐ లోన్ బకాయిలు పదవీ విరమణ చేసిన వారికి ఎన్కాష్మెంట్ ఆఫ్ ఎర్న్ లీవ్‌లు, బిల్లులు, ఫించను దారులకు మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరిముల్లా షాఖాదరి, జిల్లా కోశాధికారి పోతురాజు, జిల్లా ఉపాధ్యక్షులు మురళీకష్ణ, రహిమాన్, జిల్లా సంయుక్త కార్యదర్శి కోట సాహెబ్, శ్రీనివాసరావు , నగరశాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న జిల్లా కార్యవర్గ సభ్యులు

వైసిపికి సుచరిత గుడ్‌బై?

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత దంపతులు వైసిపిని వీడి జనసేనలోకి చేరాలని యోచిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం వారు తమ అనుయాయులతో చర్చించారు. గత ఎన్నికలలో తాడికొండ నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఆమె గత కొంత కాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల తాడికొండ ఇన్‌ఛార్జిగా డైమండ్‌బాబును నియమించారు. దీంతో ఆమె కొంత మనస్తాపానికి గురయ్యారు. అయితే ఆమె భర్తకు అయినా అవకాశం ఇస్తారని భావించినా అవకాశం ఇవ్వలేదు. ఐటి శాఖ నుంచి రిటైర్ అయిన తరువాత సుచరిత భర్త దయాసాగర్‌కు మచిలీపట్నం పోర్టు చైర్మన్‌గా నియమించారు. ఆయన బాపట్ల ఎంపి స్థానం ఆశించారు. ఆమె అనారోగ్య కారణాల వల్ల రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనలేకపోతున్నారు. ఆమె భర్తకు వైసిపిలో గుర్తింపు లేకపోవడంతో ఇద్దరూ కలిసి జనసేనలోకి వెళ్లాలని యోచిస్తున్నారు.

సాగర్ కుడి కాల్వలో ఒకరు గల్లంతు

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

నాగార్జునసాగర్ కుడి కాలువలో స్నానానికి వెళ్ళి ప్రమాదవశాత్తు నీటిలో కొట్టుకుపోయి వ్యక్తి గల్లంతైన సంఘటన మాచర్ల పట్టణంలోని బొంబాయి కంపెనీ వద్ద ఆదివారం జరిగింది. గల్లంతైన వ్యక్తి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. పల్నాడు జిల్లా ఈవూరు మండలం కొండ్రముట్ల పంచాయితీలోని దుష్మాన్‌పేటతండాలో నివాసం వుండే రమావత్ అశోక్ నాయక్ భార్య స్నేహ , వారి కుమారుడు జోహన్ కలిసి శనివారం మాచర్ల పట్టణంలోని వినాయకునిగుట్టలోని ఒక చర్చికి వచ్చారు. మరసటి రోజు ఆదివారం తిరిగి వారి ఊరు వెళ్ళటానికి ముందు రమావత్ అశోక్ నాయక్ అక్కడకి దగ్గర్లోని నాగార్జునసాగర్ కుడికాలువ వద్దకు స్నానానికి వెళ్ళాడు. కొద్ది సేపటి తరువాత అశోక్‌తో బాటు స్నానానికి వెళ్లిన వారిలో దేశావత్ శివానాయక్ చర్చి వద్దకు వచ్చి అశోక్ కుడికాలువలో బొంబాయి కంపెనీ వద్ద అశోక్ స్నానం చేస్తుండగా నీటి వరవడికి కాలువలో కొట్టుకొని పోయినట్లు అతని భార్యకు తెలిపాడు. దాంతో అక్కడి వారంతా కాలువ వద్ద వెతకగా అశోక్ కనిపంచలేదు. అశోక్ భార్య స్నేహ మాచర్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అశోక్ , స్నేహలకు 5 సంవత్సర క్రితం వివాహం జరిగింది. వారికి మూడు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని అశోక్‌నాయక్ కోసం వెతుకుతున్నారు.

14,15 తేదీల్లో జిల్లా మహాసభ జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

14,15 తేదీలలో జరిగే సిపిఎం జిల్లా 25 మహాసభ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు ఆదివారం పిలుపునిచ్చారు. మంగళగిరి సిపిఎం కార్యాలయంలో నాయకులు బి కోటేశ్వరి అధ్యక్షతన జరిగిన మంగళగిరి రూరల్ మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల మీద పెనుభారాలు వేస్తూ తరుణంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు రూపొందించుటకై జరిగే సిపిఎం జిల్లా 25 మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం ఎడల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షత పూరిత వైఖరికి దేశ ప్రజలందరూ ఖండించాలని కోరుతూ 11వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సంఘీభావ సభను జయప్రదం చేయాలన్నారు. ఈనెల ఐదో తేదీ నుండి జనవరి 8 వరకు జరిగే గ్రామ రెవెన్యూ సదస్సులో భూ సమస్యల మీద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి అర్జీ రూపంలో అందించాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు, బాబు వరప్రసాద్, కోటిలింగం శ్రీధర్, నరసింహారావు, అజయ్ తదితరలు పాల్గొన్నారు.

సిఆర్‌డిఎ డిజైన్‌పై 14 వరకు గడువు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఏపిసిఆర్‌డిఏ ప్రాజెక్టు ఆఫీసు బిల్డింగు ఎలా ఉండాలనే దానిపై అధికారులు వెబ్ సైట్ ద్వారా పోలింగ్ గడువును ఈనెల 14వ వరకు పొడిగించారు. నవంబర్ 30వ తేదీ నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. అయితే మరింత మంది ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేందుకు సిఆర్‌డిఏ అధికారులు మరో ఏడు రోజుల పాటు ఓటింగ్ కు కల్పించింది. ఈ నెల 14వ తేదీ వరకు ప్రజలు వారి అభిప్రాయలను తెలపవచ్చని అధికారులు తెలిపారు. రాజధాని నిర్మాణంలో ఇప్పటికే ప్రతి అంశాన్ని ప్రజలకు నచ్చిన విధంగా వారి ఆమోదంతో చేసుకుంటూ ముందుకెళ్తున్న సిఆర్‌డిఏ అధికారులు ప్రజలను మరింత దగ్గర చేయాలని నిర్ణయించారు. ప్రాజెక్టు ఆఫీసు నిర్మాణం ఎలా ఉండాలనే దానిపై పది ఆకర్షణీయమైన డిజైన్లను చేయించి వెబ్ సైట్‌లో ఉంచారు. ప్రజలు తమకు నచ్చిన డిజైన్ మీద క్లిక్ చేసి ఓట్ చేస్తే మెజార్టీ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రజలు కింది లింకు ద్వారా సిఆర్‌డిఏ వెబ్ సైట్లోకి వెళ్లి ఓటింగ్ లో పాల్గొనవచ్చని అధికారులు తెలిపారు

పదిమంది జూదరులు అరెస్టు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి కొప్పురావు కాలనీ 11వ లైన్ లో సమాచారం మేరకు పేకాట ఆడుతున్న పదిమందిని పట్టణ పోలీసులు ఆదివారం సాయంత్రం అరెస్టు చేశారు . వారి వద్ద నుండి రూ. 25 వేలు నగదు, ఏడు సెల్ ఫోన్లు స్వాధీన చేసుకున్నట్లుగా పోలీసులు తెలిపారు.

ప్రజాశక్తి - కొల్లిపర

మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలో ఆదివారంపేకాట ఆడుతున్న 6 గురుని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.6540 నగదు సీజ్ చేసి స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేసినట్లు కొల్లిపర ఎస్సై కోటేశ్వరావు తెలిపారు.

తీసుకున్న గొలుసు ఇవ్వాలన్నందుకు హత్య

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

బంగారు గొలుసు తీసుకున్న వ్యక్తిని తిరిగి ఇవ్వమన్నందుకు వివాహితను హత్య చేసిన సంఘటన ఆదివారం సత్తెనపల్లి పట్టణంలో ఆదివారం వెలుగు చూచింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రంగా కాలనీ లో నివాసం ఉంటున్న తోకల రమాదేవిని(42) హత్యకు గురైంది. రాజుపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన తోకల యలమంద రమాదేవి దంపతులు సత్తెనపల్లి రంగా కాలనీ లో నివాసం ఉంటున్నారు. యలమంద భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తుండగా కుమారుడు అమెజాన్‌లో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నారు. కుమార్తె 6వతరగతి చదువుతున్నది. రమాదేవికి కొత్తపాలెం కు చెందిన. గోసుల వెంకట్రావుతో 10 సంవత్సరాలుగా వివాహేతర సంబంధం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో. వెంకట్రావు ఆర్థిక అవసరాల నిమిత్తం సుమారు 24 గ్రాముల బంగారపు నాంతాడు ను రమాదేవి దగ్గర తీసుకున్నాడు. ఈ క్రమంలో వెంకట్రావు కు రమాదేవి కి మధ్య వివాదం జరుగుతున్నది. బంగారు గొలుసు ఇవ్వాలని తరచూ గొడవపడుతుంది. శనివారం తల్లిదండ్రులు సమావేశం ఉందని వెళ్ళిన రమాదేవి సాయంత్రం వరకు రాకపోయేసరికి కుమారుడు రవీంద్ర తల్లికి ఫోన్ చేసినా కలవలేదు. బంగారు గొలుసు ఇస్తానని చెప్పి తీసుకెళ్ళి రమాదేవి ని గొంతు నులిమి హత్య చేశాడని పోలీసులు తెలిపారు. పట్టణ పరిధిలోని క్రోసూరు రోడ్డు లో ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న పంటపొలాల్లో మహిళ మృతదేహం ఉందన్న సమాచారం మేరకు పట్టణ సిఐ బ్రహ్మయ్య ఎస్ఐ సంధ్యారాణి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు రవీంద్ర ఫిర్యాదు మేరకు పట్టణ సిఐ బ్రహ్మయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వారం రోజుల్లో తండ్రీకొడుకు మృతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వారం రోజుల వ్యవధిలో తండ్రి కొడుకు లు మృతి చెందారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘాల సీనియర్ నాయకులు తడవర్తి సత్యనారాయణ (63)అతని కుమారుడు భాస్కరరావు (40) వారంరోజుల్లో మృతి చెందారు. కుమారుడు తడవర్తి భాస్కరరావు ఈనెల 2వతేదీన గుండెపోటుతో మరణించాడు. కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేని తండ్రి సత్యనారాయణ అనారోగ్యంతో ఈ నెల 5తేదీన ఆసుపత్రిలో చేరారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆదివారం మృతి చెందారు. తండ్రి కొడుకులు మృతి చెందడంతో కొమెరపూడి లో విషాద ఛాయలు అలుముకున్నాయి. సత్యనారాయణ గ్రామంలో ఎరువులు పురుగుమందుల దుకాణాన్ని తోపాటు ధాన్యం, పత్తి, అపరాల వ్యాపారం నిర్వహిస్తున్నారు. సత్తెనపల్లి ప్రాంతంలో అందరికీ సుపరిచితులు కావటంతో సత్యనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు పెరుమళ్ళ శివన్నారాయన, దివ్వెల శ్రీనివాసరావు, వాసు సత్యనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మతునికి భార్య రత్నకుమారి తో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

సిపిఎం అభిమాని ఎర్రజెండా ముస్తఫా మృతి

ప్రజాశక్తి - క్రోసూరు

ముస్తఫా (ఫైల్)

మండల కేంద్రమైన క్రోసూరుకు చెందిన సిపిఎం సీనియర్ సభ్యులు ఎర్రజెండా ముస్తఫా (65) శనివారం రాత్రి గుండెపోటుతో తన నివాసంలో మరణించారు. ఆయన మృతికి సిపిఎం పల్నాడు జిల్లా మహాసభ సంతాపం తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ ఒక ప్రకటన జారీ చేశారు. సిపిఎం కోసం గట్టిగా నిలబడిన ముస్తఫా మరణం బాధాకరమని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

చందనను అభినందిస్తున్న షేక్ మస్తాన్ షరీఫ్ తదితరులు

మహిళల కబడ్డీ జాతీయ స్థాయి పోటీలకు ఈశ్వర్ ఇంజినీరింగ్ విద్యార్థిని

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జెఎన్‌టియు కాకినాడ సెంట్రల్ జోన్ మహిళా కబడ్డీ పోటీల్లో తమ కళాశాల ఎంబిఎ విద్యార్థిని పి.చందన ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మండలంలోని కేసానుపల్లిలో ఉన్న ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్‌షరీఫ్ తెలిపారు.అన్నారు. కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతూ ఒంగోలు రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో గత నెల 24, 25 తేదీల్లో జరిగిన యూనివర్సిటీ అంతర కళాశాలల (సెంట్రల్ జోన్) మహిళ కబడ్డీ పోటీల్లో చందన తన ప్రతిభను చాటి తమిళనాడు రాష్ట్రం కరైకుడి అలగప్పా యూనివర్సిటీలో త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లోనూ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. చందనను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్, ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ మల్లేశ్వరరావు, వ్యాయామ విభాగాధిపతి హెచ్.గంగాధర్, అధ్యాపకులు అభినందించారు.

చరణేశ్వర్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో జిల్లా ప్రథమ స్థానం సాధించిన బ్రహ్మనాయుడు పాఠశాల విద్యార్థి

ప్రజాశక్తి కారంపూడి

బాలోత్సవంలో భాగంగా పల్నాడు జిల్లా స్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) మోడల్ టెస్ట్‌లో కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వింజమూరి చరణేశ్వర్ 120 మార్కులకు గాను 111 మార్కులతో జిల్లాల్లో ప్రథమ స్థానం సాధించినట్లు హెచ్‌ఎం అనంత శివ తెలిపారు. చరణేశ్వర్‌ను హెచ్‌ఎంతోపాటు పాఠశాల ఎన్‌ఎంఎంఎస్ కో-ఆర్డినేటర్ భానుప్రకాష్, వెంకట్రావు, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్ చదువుల్లోనూ బాగా రాణించాలని ఆకాంక్షించారు.

మహాసభలో మాట్లాడుతున్న డాక్టర్ నాగోతు ప్రకాశరావు

విరాళం చెక్కును అందజేస్తున్న తాండవ కృష్ణ

సంఘీభావం... ఆర్థిక సహకారం..

- సిపిఎం పల్నాడు జిల్లా మహాసభలో మాట్లాడిన ఐఎంఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగోతు ప్రకాశరావు
- పల్నాడు విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి తాండవ కృష్ణ రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరుతున్న సిపిఎం పల్నాడు జిల్లా మహాసభల్లో నరసరావుపేట మదర్ థెరిస్సా మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ఐఎంఎ పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగోతు ప్రకాశరావు సంఘీభావంగా మాట్లాడారు. రానున్న రోజుల్లో అన్ని రాజకీయ పార్టీలకు కమ్యూనిస్టు సిద్ధాంతాలు దిక్సూచిగా నిలుస్తాయని చెప్పారు. సిపిఎం చేపట్టే ప్రజా ఉద్యమాలు ప్రజల కోసమేనని, ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని అన్నారు. భవిష్యత్‌లో ప్రజా ఉద్యమాలు మరింత బలోపేతం అవుతాయని, సిపిఎం శ్రేణుల ద్వారా ప్రజలు చైతన్యవంతులు కావాలని అన్నారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని కోటప్పకొండ రోడ్డులో పల్నాడు విజ్ఞాన కేంద్రం భవన నిర్మాణానికి గుంటూరులోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో ఉన్న ఎంవిఎస్ మెమోరియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.తాండవకృష్ణ రూ.లక్ష విరాళం ప్రకటించారు. ఈ మేరకు చెక్కును సిపిఎం పల్నాడు జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ఛైర్మన్ గుంటూరు విజయ్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా తాండవకృష్ణ మాట్లాడుతూ పల్నాడు ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వాలకు, ప్రజా ప్రతినిధులకు పల్నాడు విజ్ఞాన కేంద్రం దిశా నిర్దేశం చేసే కేంద్ర బిందువుగా నిలవాలని, దేశ సంస్కృతి, సంప్రదాయాలు బావి తరాలకు తెలియజెప్పే విజ్ఞాన కేంద్రంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

వినుకొండ డిపోకు మరో 3 కొత్త బస్సులు

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో గుంతల్లేని రోడ్లు, ప్రజలకు అంతరాయం లేని ఆర్టీసీ సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రూ. 10.5 లక్షల కోట్లు అప్పులు చేసిన వైసిపి పాలనలో గుంతలు కూడా పూడ్చలేదని, డొక్కు బస్సులతో ప్రజల్ని తిప్పలు పెట్టారని ఎద్దేవా చేశారు. వినుకొండ నుంచి విజయవాడకు 3 ఎక్స్‌ప్రెస్ బస్సులను ఏర్పాటు చేయగా వాటిని ఆదివారం వినుకొండ డిపోలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలతో కలిసి ఆంజనేయులు ప్రారంభించి మాట్లాడారు. 5 నెలల్లో వినుకొండ డిపో నుంచే 20పైగా బస్సులు ప్రారంభించామని, రాష్ట్రవ్యాప్తంగా 300కిపైగా కొత్త సర్వీసులు నడుస్తున్నాయని అన్నారు. రూ.18 కోట్లతో కొత్త బస్టాండ్ కట్టాలని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. జగన్ పాలనలో రోడ్లు, బస్సుల్ని పట్టించుకోక పోవడంతో పాటు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులను ప్రభుత్వంలో విలీనం పేరిట మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పూడ్చటానికి రూ.900 కోట్లకుపైగా కేటాయించి నిధులు విడుదల చేశారని, పనులన్నీ వేగంగా సాగుతున్నాయన్నారు. సంక్రాంతి నాటికి రోడ్లపై ఎక్కడ గుంతలు కనిపించవన్నారు. విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా బస్సు సర్వీసులు నడపాలని డిపో మేనేజర్‌కు సూచించారు. లాభసాటి మార్గాలతో పాటు ప్రజల సౌకర్యార్థం నష్టం వాటిల్లినా పల్లెటూర్లకు సర్వీసులు నడపాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మరికొన్ని కొత్త బస్సుల వినుకొండ డిపోకు తీసుకొస్తామని, ఇంద్ర బస్సులూ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, డిపో మేనేజర్ నాగేశ్వరావు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు భూమిపై మంత్రితో మాట్లాడతా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- రెంటచింతల : మండల కేంద్రమైన రెంటచింతలలో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థలం కేటాయింపులో గత పాలకులు నిర్లక్ష్యంచేయడం వల్ల నాబార్డు నిధులు రూ.1.45 కోట్లు వెనక్కి వెళ్లాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. కేజీబీవీ సమీపంలో 447/3 సర్వే నంబర్‌లో 6.80 ఎకరాలు ఉండగా అందులో ఐదెకరాలు పాఠశాల భవన నిర్మాణానికి కేటాయించాలని అప్పటి గురజాల ఆర్డీవో పార్థసారథి, తహశీల్దార్ ఎ.శ్రీనివాసులు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే బుట్ట దాఖలైందని తెలిపారు. ఇక్కడకు కేటాయించిన నిధులను వినుకొండ గిరిజన సంక్షేమ పాఠశాల నిర్మాణానికి తరలించడం వల్ల స్థలం బీడు భూమిగా దర్శనమిస్తోందని విమర్శించారు. ఈ సమస్యను రెవెన్యూ మంత్రి అనగానే సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి ఆ భూమిని గిరిజన గురుకుల సొసైటీకి ఇచ్చేలా కృషి చేస్తామన్నారు. మాచర్ల నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనే 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు 95 శాతానికి పైగా మార్కులు సాధిస్తే ఆ పాఠశాలలోనే టీచర్ల అందరికీ ఒక్కొక్కరికి రూ.పదివేల రివార్డు అందిస్తామన్నారు. తాళ్లపల్లిలో కేంద్రీయ విద్యాలయం వచ్చేలా కృషిచేసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉమ్మడి గుంటూరు జిల్లా గర్వపడేలా చేస్తా..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్

ఇప్పుడిప్పుడే ఢిల్లీలో మంచి గుర్తింపు వస్తోందని, బుర్రిపాలెం, రావిపాడు, పల్నాడుతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లా గర్వంగా తలెత్తుకునేలా వ్యవహరిస్తానని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరుతో పాటు పల్నాడు ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. నరసరావుపేట మండలం రావిపాడులో జరుగుతున్న అమలోద్భవి మాత ఉత్సవాలకు ఆదివారం ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. తన బాల్యం, విద్యాభ్యాసం నరసరావుపేటలో కొనసాగిందని, పల్నాడు ప్రాంతంతో విడదీయరాని అనుబంధం ఏర్పడిందని గుర్తు చేసుకున్నారు. బాల్యంలో ఎదురైన కొన్ని ఘటనలు జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేస్తాయని, ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ, విలువలే తన విజయానికి మూల కారణమని అన్నారు. అమెరికాలో పెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించినా, డాక్టర్‌గా సేవచేసినా కలగని సంతృప్తి రాజకీయాల ద్వారా చేస్తున్న ప్రజాసేవతో కలుగుతోందని చెప్పారు. 2014 ఎన్నికల్లో నరసరావుపేట నుండి పోటీ చేయాలని భావించిన కుదరలేదన్నారు. నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు సమర్థత కలిగిన వ్యక్తి అని, పల్నాడు ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. తోటి ప్రజాప్రతినిధుల మద్దతుతో పల్నాడు అభివృద్ధికి సహకరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు నాగోతు శౌరయ్య, పూదోట సునీల్, పారిష్ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజలగుండె చప్పుడు సుబ్బారెడ్డి

సంస్మరణ సభలో వక్తలు

పిఎన్ఎం నేత గాదె సుబ్బారెడ్డికి ఘననివాళి

ప్రజాశక్తి–తాడేపల్లి

చివరి శ్వాస వరకు ఎర్రజెండా కింద నిలిచి కళారంగంలో విశిష్ట సేవలందించిన గాదె సుబ్బారెడ్డి ఉత్తమ కమ్యూనిస్టుగా నిలిచారని సిపిఎం, ప్రజాసంఘాల, ఇతర పార్టీల నాయకులు కొనియాడారు. . గత నెల 30వ తేదీ కృష్ణానదిలో ఈతకు వెళ్లి గుండెపోటుతో మరణించిన ప్రజా నాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి సంస్మరణ సభ సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రవి అధ్యక్షతన తాడేపల్లి బైపాస్‌రోడ్డులోని సిఎస్ఆర్ కల్యాణ మండపంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పిఎన్ఎం నాయకులు సుబ్బారెడ్డితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు పుణ్యవతి మాట్లాడుతూ ప్రజల కోసం పని చేసే వారు అరుదుగా ఉంటారని, అటువంటి కోవకు చెందిన సుబ్బారెడ్డి లాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం తీరని లోటని నివాళులర్పించారు. చనిపోయినా తన శరీరం ప్రజల కోసం ఉపయోగపడాలనే ఉద్దేశంతో అవయవదానానికి కుటుంబసభ్యులు ముందుకు వచ్చి నెరవేర్చడం అభినందనీయమని అన్నారు. సుబ్బారెడ్డి అంతియ సంస్కారంలో కూడా కుటుంబం లౌకిక సాంప్రదాయాలు పాటించడం అభినందనీయమని చెప్పారు. సిపిఎం పూర్వ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ ఎంబివికె చైర్మన్ పి.మధు మాట్లాడుతూ సమాజంలో 70 శాతంగా ఉన్న పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై అభ్యుదయ రచనలు చేసి ప్రజలకు అవగాహన కల్పించడంలో ధిట్ట అని కొనియాడారు. ఇటీవల తమతో కలిసి తెలంగాణ గడ్డ మీద ప్రముఖ రచయిత సుద్దాల హనుమంతు పేరు మీద పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని రూపకల్పన చేసిన కొద్ది రోజులకే ఇలా జరగడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా మాజీ ఎంఎల్‌సి వైవిబి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 1990, 2000 సంవత్సరాల మధ్య 30 సంవత్సరాల పాటు కృష్ణాజిల్లా ఉయ్యూరులో రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగంలో ఓ కీలకమైన పాత్ర పోషించారని నివాళులర్పించారు. సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలనే సంకల్పం, తపన తనలో కలిగించారని చెప్పారు. రాష్ట్రంలో అప్పట్లో బలమైన శక్తులుగా ఉన్న కాంగ్రెస్, టిడిపిలను కాదని ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా ఉయ్యూరులో గెలవడానికి ఆయన కృషి దాగి ఉందన్నారు. గ్రామాల అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చాలి అనే విషయం ఆయన నుంచే నేర్చుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్కిట్లు రాసి ప్రదర్శించడంలో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు. ప్రజా నాట్యమండలి తెలంగాణ రాష్ట్ర నాయకులు పి.దేవేంద్ర మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం విడిపోయినా తమ ఆలోచనలు, కళారూపాలు తయారు చేయడంలో మానసికంగా తామంతా కలిసే ఉన్నామని చెప్పారు. ప్రజా నాట్యమండలి నుంచి తామంతా ఉద్యమబాటలో వచ్చిన వారమేనని గుర్తు చేసుకున్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు ఎస్ పుణ్యవతి, పిమధు, బి తులసిదాస్ తదితరులు

నివాళులర్పించి మాట్లాడుతున్న వైవి

కళాకారుల గేయాలాపన



సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులతో పుణ్యవతి, హాజరైన వారు



డి.శ్రీనివాసకుమారి

డి.కాశీవిశ్వనాథ్

వై.కేశవరావు

పి.మురళీకృష్ణ

కళా రంగాన్ని గడపగడపకు తీసుకెళ్లిన దాంట్లో సుబ్బారెడ్డి కృషి దాగి ఉందని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ ప్రజా నాట్యమండలి రాష్ట్ర కేంద్రంలో కీలకంగా పని చేస్తున్న సుబ్బారెడ్డి మరణం బాధాకరమని నివాళు లర్పించారు. 20 సంవత్సరాల తమ సన్నిహిత్యంలో విలువైన సమయం వెచ్చించి ప్రజా నాట్యమండలి అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. సహజ నటుడు అయిన సుబ్బారెడ్డి టా వీం... టా వీం... టా వీం నాటికలో సామాన్యుడి పాత్ర ప్రజలను విశేషంగా ప్రభావితం చేసిందని వివరించారు. ప్రముఖ సినీ నటులు అజయ్‌ఘోష్ మాట్లాడుతూ తాను ఎక్కడ ఉన్నా ఏ స్థితిలో ఉన్నా తనను ఈ దశలో నిలబెట్టిన ప్రజా నాట్యమండలి, ఎర్రజెండాను మరువనని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక రాజ్య స్థాపన కోసం కాలికి గజ్జె కట్టి డప్పు చేతపట్టి తన ఆటపాట ద్వారా ప్రజలను మేల్కొల్పిన ధన్యజీవి సుబ్బారెడ్డి అని నివాళులర్పించారు. విజయవాడ ఎంబివికె కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ . ఎంబివికె, బాలోత్సవం కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. కరోనా కష్టకాలంలో కూడా సాంస్కృతిక కార్యక్రమాల్లో పిల్లల్ని భాగస్వామ్యం చేయడంలో కీలకపాత్ర పోషించారని చెప్పారు. ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్ మాట్లాడుతూ ఉద్యమంలో పని చేయడానికి కుటుంబం మొత్తం ఆయనకు మద్దతుగా నిలవడం గొప్ప విషయమన్నారు. ఆయన లేని లోటు ప్రజాతంత్ర ఉద్యమంతో పాటు ఆ కుటుంబానికి కూడా తీరని లోటని చెప్పారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ రైతు సంఘంలో 15 సంవత్సరాలు పాటు కలిసి పని చేసిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. సంస్మరణ సభకు తొలి పలుకులు పలికిన ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, సభకు అధ్యక్షత వహించిన ఎం.రవి మాట్లాడుతూ కళా రంగంలో, ప్రజాక్షేత్రంలో ఆయనతో పని చేసిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ సుబ్బారెడ్డికి నివాళులర్పించారు. ముందుగా సుబ్బారెడ్డి చిత్రపటం వద్ద కేంద్ర, రాష్ట్ర నాయకులతో పాటు ఆయనతో పరిచయం ఉన్న అనేక మంది తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళారంగంలో పని చేస్తున్న అనేక మంది ఘనంగా నివాళులర్పించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజా నాట్యమండలి కళాకారులు గంట పాటు తమ సాంస్కృతిక కళారూపాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి సతీమణి శివలీల, కుమార్తెలు శిరీష, ఆషాదేవి, శ్రీకాంత్‌రెడ్డి, శివనాగేంద్రరెడ్డి , గాయకుడు ఎ జగన్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షను ప్రారంభించి ప్రసంగిస్తున్న పాశం రామారావు

ఎసిసి కార్మికుల దీక్షలకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి–తాడేపల్లి

తమకు న్యాయంగా రావలసిన నష్టపరిహారం కోసం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నడుపుతున్న పోరాటం అభినందనీయమని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అభినందించారు. ఐదో రోజుకు చేరిన రిలే దీక్షలను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమస్య పరిష్కారానికి మంత్రి లోకేష్ చొరవ చూపటం పట్ల స్వాగతించారు. అయితే ఈ సమస్య ప్రజాధర్బార్లో పరిష్కారం కాదని విశ్లేషించారు. అటు సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం, ఇటు కార్మికులను, యూనియన్ నాయకులను కూర్చోబెట్టి, చర్చలు జరిపి పరిష్కార దిశగా మంత్రి కషి కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. దీక్షల్లో డి నాగేశ్వరరావు, వై సాంబయ్య, ఆర్ ఇస్మాయిల్, ఏ నాగేశ్వరరావు, ఆరిఫ్ కూర్చు నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, బూరగా వెంకటేశ్వర్లు, ఏఐఎఫ్ టి యు నాయకులు కె కోటయ్య, కే ఆదినారాయణ, పోరాట కమిటీ కన్వీనర్ కూరపాటి స్టీవెన్, బి అంకయ్య, ఎం ఆశీర్వాదం, బి సూర్యప్రకాష్, రమాదేవి, శారద, శారమ్మ, దుర్గ భవాని, హిమంబి, భాష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేరిమాత తేరు ఉత్సవం

ప్రజాశక్తి – మంగళగిరి

మంగళగిరి పార్క్ రోడ్ లోని నిర్మల మాత ఆలయ 33 వ వార్షిక మహోత్సవ వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఫాదర్ ఏరువా బాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో 23 మంది ఫాదర్లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మేరీ మాత తేరు ఉత్సవం పార్క్ రోడ్డు పుర వీధుల్లో ఘనంగా నిర్వహించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులను అరికట్టాలి : ఐద్వా

ప్రజాశక్తి –గుంటూరు

మహిళలు, చిన్నారులపై దాడులు అరికట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు జరుగుతున్న హింస వ్యతిరేక వారోత్సవాలలో భాగంగా స్థానిక వెంకటాద్రి పేటలో సమావేశం జరిగినది. సమావేశంలో సిఐటియు నగర అధ్యక్షురాలు టి.రాధ మాట్లాడుతూ మహిళలు ఇంటా, బయటా అనేక రకాలుగా హింసకు గురి అవుతున్నారని అన్నారు. మహిళల సంరక్షణకు ఎన్ని చట్టాలు తెచ్చినా అమలు కావట్లేదన్నారు. ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి మాట్లాడుతూ గత ఏడాది భాగస్వాములు లేదా బంధువుల చేతుల్లో రోజుకు సగటున 140 మంది మహిళలు హత్యకు గురయ్యారని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించిందన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీ వలన అనేక రూపాలలో మహిళలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు అనేక రకాలుగా వాగ్దానాలు చేసి గెలిచిన కూటమి ప్రభుత్వం, తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని అన్నారు.ఈ సందర్భంగా స్థానిక మహిళా సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఏ నాగేశ్వరి అధ్యక్షురాలిగా, ఓ.రోజమ్మ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సునంద, మేరీ, సునీత, జ్ఞానావతి, నాగేంద్రం, దీనమ్మ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పింఛన్లను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి – తుళ్లూరు

రాజధాని గ్రామాల పారిశుధ్య కార్మికులు, అసెంబ్లీ, హైకోర్టులో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులు, అంగన్వాడి, ఆశాలకు గత ప్రభుత్వం నిలిపివేసిన సామాజికపెన్షన్ ను తక్షణమే పునరుద్ధరించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శ దయా రమాదేవి కోరారు. ఈ మేరకు శనివారం రాత్రి సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎంరవి అధ్యక్షతన తుళ్లూరులో సామాజిక పెన్షన్ల సాధనకై జరిగిన కార్మిక సదస్సులో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మిక లపై కక్షగట్టి అన్యాయంగా నిలిపివేసిన రాజధాని సామాజిక పెన్షన్‌ను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించాలని కోరారు. గత నాలుగు సంవత్సరాల నుండి రాజధాని లోని గ్రామాల్లో పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులు, అసెంబ్లీ, హైకోర్టులో హౌస్ కీపింగ్ చేస్తున్న కార్మికులు వీరితో పాటు అంగన్వాడి, ఆశా వర్కర్లకు సామజక పెన్షన్లు నిలిపివేయడంతో ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. సి ఆర్ డి ఏ లోని కొందరు అధికారులు కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించి పెన్షన్ రానివ్వకుండా అడ్డుపడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఇప్పటికే ఆరు నెలలు పూర్తయిందని కొత్త ప్రభుత్వం తమకు సామాజిక పెన్షన్ పునరుద్ధరిస్తుందని కార్మికులందరూ ఎదురు చూస్తున్నారని ఇక ఆలస్యం చేయకుండా ప్రభుత్వం వెంటనే రాజధాని అసంఘటితరంగా కార్మికులకు నిలిపివేసిన పెన్షన్ పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని రమాదేవి కోరారు. పెన్షన్ తో పాటు కార్మికులందరినీ ఆప్కాసులోకి తీసుకొని వారికి ఇస్తున్న అర కొర జీతాలను పెంచాలని కోరారు. రోజురోజుకీ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో కార్మికులకు ఇస్తున్న వేతనాలు సరిపోక అప్పుల ఊబిలోకి రాజధానికార్మికు లు

సదస్సులో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

నెట్టబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు జీతాలు పెంచాలని రమాదేవి కోరారు. సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు మాట్లాడుతూ, రాజధాని లోని అభివృద్ధి పనులలో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాజధానిలో పనిచేస్తున్న అసంఘటితరంగ కార్మికులందరికీ పని భద్రత కల్పించాలని అన్నారు. కార్మికుల సంఖ్య తగ్గడంతో పని భారంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్యం పాలు అవుతున్నారని అన్నారు. సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు మాట్లాడుతూ స్కీం వర్కర్ల అందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని అన్నారు. రాజధాని ప్రాంతంలో అద్దెలు పెరిగిన నేపథ్యంలో అంగన్వాడి కేంద్రాల అద్దెలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పేరం బాబురావు, రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ సుశీల, కుంభా గోపిరాజు, అసెంబ్లీ యూనియన్ కార్యదర్శి గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విజయపురిసౌత్‌లోని సాగరమాత ఆలయం వద్ద పేదలకు స్థానిక ఫ్లైటెక్ ఏవియేషన్ ఎండీ కెప్టెన్ మమత ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ పెరిగిన చలి తీవ్రత దష్ట్యా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్, చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు తల్లి శ్రీహరమ్మ ఇటీవల మరణించారు. భాస్కర్ సినిమా హాల్ సెంటర్‌లోని వారి స్వగహంలో శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ నాయకులున్నారు.

విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

ప్రజాశక్తి- మాచర్ల

విద్యా విధానంపై సమగ్ర చర్చ జరిపి, విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందేలా మెరుగైన విధానాలను ప్రభుత్వాలు అమలు చేయాలని పల్నాడు అధ్యయన వేదిక అధ్యక్షుడు, రిటైర్డ్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గాదె రామకృష్ణారావు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో రాయచోటి దగ్గర ఉన్న కొత్తపల్లి ఉర్దూ హై స్కూల్లో ఉపాధ్యాయునిపై దాడి, హత్య ఘటన దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆందోళన వ్యక్తంచేశారు. ఉపాధ్యాయుల స్థాయిని ఎంతగా దిగజార్చారో ఈ సంఘటన ద్వారా మనం అవగతం చేసుకోవచ్చుననని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం పని గంటలు పెంచడం కంటే.. విద్యార్థులలో నైతికత, అలవాట్ల గురించి.. పాఠ్యాంశాల్లో రావలసిన మార్పులపై లోతైన చర్చ చేయాలని ఆయన సూచించారు. గంజాయి లాంటి మాదక ద్రవ్యాలు మాత్రమే కాక.. సినిమా కూడా ఒక మాదక ద్రవ్యంగా నేడు మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మేధావులతో చర్చలు జరిపి మంచి విద్యావిధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని రామకృష్ణారావు అభిప్రాయం వ్యక్తం చేశారు.

వసతిగృహాలు టు నల్లబజారు!

- తరలిపోతున్న పిల్లల బియ్యం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పౌరసరఫరాల సంస్థ ద్వారా సంక్షేమ హాస్టళ్లకు, మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేసే ఫోర్టిఫైడ్ బియ్యం నల్లబజారుకు తరలిపోతోంది. బీపీటీ బియ్యంతో పోటీపడుతూ కిలో రూ.60 నుంచి రూ.70 చొప్పున విక్రయాలు సాగిస్తున్నారు. ఉచితంగా సరఫరా చేసే పీడీఎస్ బియ్యం వ్యాపారులపరం కావడంతో వీటి వినియోగంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పిల్లల్లో రక్తహీనత నివారణకు, బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు వివిధ మిశ్రమాలతో కూడిన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని గత ప్రభుత్వం నుంచి సరఫరా చేస్తున్న విషయం విదితమే. రేషన్ లబ్ధిదారులతోపాటు.. వసతిగృహాలు, అంగన్‌వాడీలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికీ ఈ బియ్యాన్నే అందిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాల పరిధిలో

10 వరకు సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయి. ఇవి కాక.. మధ్యాహ్న భోజన పథకానికి చేసే సరఫరాతో కలుపుకొని ప్రతి నెలా సుమారు 12 నుంచి14 టన్నుల వరకు బియ్యం అవసరమవుతోంది. ఈ బియ్యం ఇప్పుడు సంచుల్లో మార్కెట్లో దర్శనమిస్తోంది. బీపీటీ బియ్యానికి పోటీగా 25 కిలోల బస్తాను రూ.1,750కి బహిరంగ మార్కెట్లో

విక్రయిస్తున్నారు. దాడులు చేసి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మౌనం వహిస్తున్నారు. ఫలితంగానే పేదలు, విద్యార్థుల బియ్యం యథేచ్ఛగా తరలిపోతోంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని బియ్యం అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆలయ జీర్ణోద్ధరణపై సమీక్ష

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని గామాలపాడు గ్రామంలో నాయకురాలు నాగమ్మ నిర్మించిన శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి వారి దేవాలయంపై పురావస్తు, దేవాదాయ అధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలోని 11వ శతాబ్దంలో పల్నాడు తొలి మహిళా మంత్రి నాయకురాలు నాగమ్మ నిర్మించిన శ్రీచెన్న మల్లిఖార్జున స్వామి దేవాలయం పున:ప్రతిష్ఠకు సంకల్పించిన విషయం విదితమే. తాళ్లాయపాలెం ప్రముఖ శైవ క్షేత్రం పీఠాధిపతులు శివ స్వాముల ఆధ్వర్యంలో జరగబోవు ప్రతిష్ఠాకార్యక్రమానికి కావాల్సిన అనుమతుల కోసం ఎమ్మెల్సీ, టీటీడీ పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి సమీక్షించారు. అనంతరం దేవాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో గామాలపాడు సర్పంచ్ జంగా సురేష్, పల్నాడు జిల్లా దేవాదాయ శాఖ అధికారి కె.వీరాంజనేయులు, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పరిసరాలను పరిశీలించి అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్సీ కృష్ణమూర్తి

పెండింగ్ కేసులు వెంటనే పరిష్కరించాలి

- గ్రామాల్లో పోలీస్ గస్తీ పెంచాలి
- డీఎస్పీ హనుమంతరావు
- సత్తెనపల్లి స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

దీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న కేసులపై దష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు పోలీస్ అధికారులకు ఆదేశించారు. సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆదివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.పెండిగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. నేరాల నియంత్రణకు గ్రామాల్లో పోలీస్ గస్తీని ముమ్మరం చేయాలని సిఐ పి.శ్రీనివాసరావును ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులలో జాప్యం లేకుండా తక్షణం స్పందించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ అమీరుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

మాచర్ల ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, మినీ అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాల పోస్టులకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాచర్ల ప్రాజెక్టు పరిధిలోని మాచర్ల, రెంటచింతల, వెల్దుర్తి, దుర్గి, కారెంపూడి మండలాల పరిధిలో అంగవ్వాడీ కార్యకర్తలు - 9, మినీ కార్యకర్త - 1, అంగన్‌వాడీ సహాయకరాల పోస్టులు - 17 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. దరఖాస్తుదారులు స్థానికులై ఉండాలని స్పష్టం చేశారు. 21-35 మధ్య వయస్సు కలిగి ఉండాలని, పదో తరగతి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈ నెల 18వ తేదీలోగా మాచర్ల ఐ.సి.డి.ఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ఏ సెంటర్‌కు దరఖాస్తు చేసుకుంటున్నదీ స్పష్టంగా రాయాలని సూచించారు.

అదానీతో సోలార్ పవర్ ఒప్పందాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి- మాచర్ల

గత ప్రభుత్వంలో అదానీతో నాటి ముఖ్యమంత్రి జగన్ చేసుకున్న సోలార్ పవర్ ఒప్పందాన్ని ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే రద్దు చేసుకోవాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు డిమాండ్ చేశారు. స్థానిక కొమెర వీరాస్వామి భవన్‌లో రెంటచింతల కార్యదర్శి కేతవత్ రంగనాయకులు అధ్యక్షతన ఆదివారం జరిగిన ఏరియా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోదీకి ఆదానీ దత్తపుత్రుడని భయపడి చంద్రబాబు మాట్లాడటం లేదన్నారు. ప్రజలపై అదనపు భారాన్ని మోపుతున్నాడంటూ జగన్‌ను విమర్శించిన చంద్రబాబు.. ఇప్పుడు చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. విద్యుత్ చార్జీలతో సహా అన్ని రకాల భారాలనూ ప్రజలపై రుద్దుతున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లపై నాడు వ్యతిరేకించిన చంద్రబాబు.. ఇప్పుడు అంగీకరించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్, మేకపోతుల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలు కొన్న ఆశిష్ విద్యార్థి

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న చేనేత వస్త్రాలయంలో విలక్షణ నటుడు ఆశిష్ విద్యార్థి ఆదివారం సందడి చేశారు. చేనేత వస్త్రాలను ఆయన కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనతో ఫొటోలు దిగేందుకు ఉత్సాహం చూపారు. చేనేత వస్త్రాలంటే తనకు చాలా ఇష్టమని.. ఇటువైపు వచ్చినప్పుడల్లా కుటుంబ సభ్యులతో కలిసి కొనుగోలు చేస్తానని ఆయన తెలిపారు.

ప్రజల చెంతకు 'అదాని కుంభకోణం'

'ప్రజాశక్తి' ప్రత్యేక సంచిక

ప్రజాశక్తి-తాడేపల్లి

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న అదానీ కుంభకోణంపై 'ప్రజాశక్తి' ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆదివారం ఉండవల్లి సెంటర్లో సిపిఎం శ్రేణులు పంపిణీ చేశాయి. ఈ సంచికలోని విశేషాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కుంభకోణంపై మైక్‌లో వివరించడంతో పాటు షాపులు, ఇళ్లలో సీపీఎం కార్యకర్తలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, వెంకటేశ్వర్లు, కొట్టె కరుణాకరరావు, కె.మేరీ, దశరథ రామిరెడ్డి, గోపిరెడ్డి, ఎల్.సత్యం, టి.భక్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిలో దయ, కరుణ అవసరం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రతి ఒక్కరిలో దయ, కరుణ అవసరమని.. సన్మార్గంలో నడుస్తూ, నైతిక విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్, హజరత్ మౌలానా మొహమ్మద్ అబ్బాస్ ఖాన్ సద్వీత అన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని బీసీ కాలనీలో ఆదివారం మజీద్ ఏ అర్కమ్ హుదా పేరుతో నూతనంగా నిర్మించిన మసీదును ప్రారంభించారు. రాష్ట్ర ఇమానే మజిలీస్ కమిటీ, హుదా సొసైటీ సంయుక్త పర్యవేక్షణలో మసీదు నిర్మాణం చేపట్టినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ సోదర భావంతో ఐకమత్యంగా జీవిస్తూ ప్రపంచశాంతికి కషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎమానే మజిలీస్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ షరీఫ్, వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ మహమ్మద్ ఇస్మాయిల్, సిరాజుద్దీన్, షేక్ సత్తార్, అతావుల్లా, తాజ్ బాషా, హఫీజ్ అబ్దుల్ కరీం, ముఫ్తీ ముజాహిద్, వినుకొండ 19వ వార్డు కౌన్సిలర్ ఎంఎస్‌కే బాషా పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

పుస్తక పఠనం వల్ల మానసిక ఉల్లాసంతోపాటు.. విషయ పరిజ్ఞానం పెరుగుతుందని ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు జి.మోహనరావు అన్నారు. విద్యార్థులందరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూ చించారు. పెదనంది పాడు శాఖా గ్రంథాలయంలో ఆదివారం 'చదవడం అంటే మాకిష్టం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులలో సమర్థవంతంగా చదివే అలవాటును పెంపొందించడానికి పెదనందిపాడు శాఖా గ్రంథాలయం వద్ద ప్రతి ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకురాలు పి.సుభాషిణి, విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్, కె.పుష్పావతి, జి.మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

మురళీకృష్ణకు సత్కారం

ప్రజాశక్తి- మంగళగిరి

మంగళగిరి ఇందిరానగర్ మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న పట్టణానికి చెందిన తిరుమలశెట్టి మురళీకృష్ణను సత్కరించారు. మీట్ లో పాఠశాల అభివద్ధికి సహకరించిన ఐదు మంది దాతలను సత్కరించారు. దాతలలో ఒకరైన తిరుమలశెట్టి మురళీకష్ణ ను కూడా సత్కరించారు. భవిష్యత్తులో పాఠశాల అభివద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జయ భారతి, ఉపాధ్యాయులు సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్



మృత్యుంజయరావు దంపతులకు సత్కారం

కొల్లిపర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పి.మృత్యుంజయరావుకు తెనాలిలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ఉత్తమ ఉపాధ్యాయులు పురస్కారానికి మృత్యుంజయరావు ఎంపికైన విషయం విదితమే. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి ఆయన పురస్కారం అందుకున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక గంగానమ్మపేట పాతశివాలయంలో ఆదిశైవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రముఖ శైవాగమ పండితులు మామిళ్లపల్లి మత్యుంజయ ప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు చిలుమూరు రామలింగేశ్వరరావు, నాగలింగం చిరంజీవి తదితరులు ముఖ్య అతిథులుగా ఆయనను సన్మానించారు. నాగలింగం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ 22 ఏళ్లుగా ఉచిత హెూమియో కేంద్రం ద్వారా వేలమందికి మత్యుంజయరావు సేవాలందించరని కొనియాడారు. మండల విద్యా వనరుల కేంద్రం రిసోర్స్ పర్సన్లు నిర్వహించిన మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. ప్రజాశక్తి, బ్రాహ్మణ పరిషత్, రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవాల్లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా మత్యుంజయరావును సత్కరించడం అభినందనీయమన్నారు.

శివశంకర్‌కు సేవా సామ్రాట్ పురస్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడకు చెందిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్... తెనాలి పట్టణానికి చెందిన సంఘ సేవకులు తన్నీరు శివశంకర్ కు సేవా సామ్రాట్ పురస్కారంతో సత్కరించనుంది. పలు సేవా సంస్థలను స్థాపించి అనేక కార్యక్రమాలను నిర్వహించడాన్ని ప్రామాణికంగా తీసుకుని ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.స్వామినాయుడు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10న కాకినాడలోని డి కన్వెన్షన్ హాల్ నందు పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రసాద్ సీడ్స్ ప్రారంభం

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండల కేంద్రమైన కాకుమానుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కారుమంచి ప్రసాద్ బాబు గ్రామంలోని ఎస్టీ కాలనీ నందు నిర్మించిన ప్రసాద్ సీడ్స్ కమ్యూనిటీ హాలును ఆదివారం కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆదివారం ప్రారంభించారు. అనంతరం కారుమంచి ప్రసాద్ బాబు ఏర్పాటు చేయనున్న ప్రసాద్ ఏజీ టెక్ ఇన్నోవేషన్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ అగ్రికల్చర్ టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్ ను సుమారుగా రూ.25 కోట్లతో నిర్మించినట్లు ప్రసాద్ బాబు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన పరికరాలు, డ్రోన్ల ను తయారుచేసి వ్యవసాయ రంగాన్ని అభివద్ధి పథంలో నిలుపుతామని చెప్పారు. దశలవారీగా యంత్రాలను, డ్రోన్లను తయారుచేసి విదేశాలకు సైతం ఎగుమతి చేస్తామన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి- మంగళగిరి

మంగళగిరి పట్టణంలో టిడిపి కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు పొందిన వారిని ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎకో పార్కులో సత్కరించారు. ఏపీ ఎంఎస్ ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర పద్మశాలీ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మంగళగిరి నుంచి అనేక పదవులు పొందిన వారంతా నియోజకవర్గ అభివద్ధికి కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వి.వి.వెంకటేశ్వరావు, పి.కోటేశ్వరరావు, ఎ.శ్రీనివాసరావు, షేక్ హుస్సేన్, ఎం.విజయ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - తాడికొండ

తాడికొండ గ్రామంలోని నార్త్ స్కూల్‌లో బండ్ల కోటేశ్వరరావు మిత్రమండలి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శ్రేష్ట హాస్పిటల్స్ వైద్యులు వైద్యసేవలు అందించారు. సుమారు 170 మందికి ఉచితంగా బీపీ, మధుమేహం, ఎముకులు, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు లక్ష్మణస్వామి, కందుల శ్రీనివాస్, గొట్టిపాటి నాగార్జున, జీఎం ప్రకాష్ పాల్గొన్నారు.

జోరుగా నకిలీ నోట్ల చలామణి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి సెంటర్లో చిరు వ్యాపారులే లక్ష్యంగా.. పెద్ద ఎత్తున నకిలీ నోట్లు చలామణి అవుతున్నాయి. రద్దీగా ఉన్న టిఫిన్ స్టాల్స్, వివిధ చిరు వ్యాపారాలు దగ్గర నకిలీ నోట్లను సులువుగా ఓ ముఠా మారుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికంగా ఉన్న కొంతమందే దీనివెనుక సూత్రధారులని వినిపిస్తోంది. ప్రధానంగా రూ.100 నోట్లు ఎక్కువగా చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది. పోలీసులు వీటిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

అందరివాడు.. సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి- చేబ్రోలు

సాటివారికి సహాయం చేయడంలో చేబ్రోలు గ్రామానికి చెందిన గట్టుపల్లి సుబ్రహ్మణ్యం ఎప్పుడూ ముందుంటున్నారు. కుల, మతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజల నోటా అందరివాడిగా మన్ననలు పొందుతున్నారు. వ్యక్తిగతంగానైనా, సామాజికంగానైనా ఇక్కడి ప్రజల శ్రేయస్సు కోసం.. అవసరానికి అనుగుణంగా స్పందించి సహాయం చేసే మంచి మనసు సుబ్రహ్మణ్యం సొంతమని గ్రామస్తులు చెబుతుంటారు. స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆశీస్సులతో చేబ్రోలు శివాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం కార్యక్రమం 40 రోజులపాటు నిర్విఘ్నంగా కొనసాగించారు. సుబ్రహ్మణ్యం సంకల్పం, బలమైన నాయకత్వ లక్షణాలతో చివరి రోజు నిర్వహించిన గ్రామోత్సవం విజయవంతమైంది. అందరినీ ఏకం చేయడంలో ఆయన పాత్ర కీలకమైంది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. నలుగురి శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే సుబ్రహ్మణ్యంలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆయన అభినందించారు. ఆర్థికంగా ధనవంతులు ఎందరున్నా.. సహాయం చేసే మనసు కొంతమందికే ఉంటుందని.. అటువంటి వారిలో సుబ్రహ్మణ్యం ఒకరని కొనియాడారు.

నేడు మండల, డివిజన్ స్థాయిలోనూ గ్రీవెన్స్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పిజిఆర్ఎస్) వికేంద్రీకరణలో భాగంగా సోమవారం నుంచి మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలో కూడా గ్రీవెన్స్ అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతోపాటు, మండల, డివిజన్ స్థాయిలో జరిగే ఈ గ్రీవెన్స్‌ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

స్థానిక ప్రజలు సమీపంలోని కార్యాలయంలో అర్జీలు అందించవచ్చని ఆమె సూచించారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదుకు నేటితో ముగియనున్న గడువు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు-కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి విడుదలైన ముసాయిదా జాబితాపై అభ్యంతరాలకు, కొత్తగా దరఖాస్తుకు సోమవారంతో గడువు ముగుస్తుందని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని డిఆర్ఒ ఎన్.షేక్.ఖాజావలి ఒక ప్రకటనలో తెలియజేశారు. గత నెల 23న విడుదల చేసిన ముసాయిదాను నియోజకవర్గ పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణ, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రచురించినట్లు పేర్కొన్నారు. తహశీల్దార్ కార్యాలయాల్లోనూ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ప్రజలు సదరు జాబితాను పరిశీలించుకొని.. అభ్యంతరాలు ఉంటే ఫారం 7, సవరణకు ఫారం 8, కొత్తగా ఓటు నమోదు కోసం ఫారం 18 పూర్తి చేసి అందించాలని సూచించారు. 2021 నవంబర్ 1 నాటికి డిగ్రీ పట్టా పొందిన వారు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు.

యూటీఎఫ్ పదో తరగతి మోడల్ పేపర్స్ విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

అన్ని స్థాయిల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పదో తరగతి మోడల్ పేపర్స్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన మోడల్ పేపర్స్‌ను ఆదివారం గుంటూరు బ్రాడీపేట 2/6లోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు, యుటిఎఫ్ జిల్లా నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థుల ప్రయోజనం కోసం యుటిఎఫ్ మోడల్ పేపర్స్ తయారు చేసి అందించటం అభినందనీయం అన్నారు. నిపుణులచేత, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత పేపర్లు తయారు చేయించి, ఈ పుస్తకాన్ని అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కమిషనర్ వి.విజయరామరాజు ఈ పుస్తకానికి ముందుమాట రాసి అభినందించారన్నారు.

మోడల్ పేపర్‌లను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు మాట్లాడుతూ మారిన సిలబస్ ప్రకారం 7 పేపర్ల విధానంలో పుస్తకం రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు అందరూ ఈ పుస్తకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, యం.కళాధర్ మాట్లాడుతూ.. యుటిఎఫ్ కార్యాలయంలో పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, ప్రస్తుతం ఇంగ్లీషు మాధ్యమంలో పుస్తకం వచ్చిందని, త్వరలో తెలుగు మాధ్యమంలో కూడా విడుదల అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎం.గోవిందయ్య, కె.రంగారావు, బెల్లంకొండ ప్రసాద్, కె.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.ఏసోబు, గఫార్, బాజిబాబా, జె.రమేష్, రామకష్ణ, కొండవీటి శ్రీనివాసరావు, గోపయ్య, ఆదాం సాహెబ్ పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం భవనాలు నిర్మించాలి

ప్రజాశక్తి-గుంటూరు

బహుళ అంతస్తు భవనాలు నిబంధనల ప్రకారం నిర్మించాలని, లేనియెడల ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వబోమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. రోడ్ల మీదకు ర్యాంప్‌లు, డ్రైన్లపై నిర్మాణాలు చేయకూడదని, డ్రైనేజి లైన్‌ను మేజర్ డ్రైన్‌లోకి అనుసంధానం చేయాలన్నారు. ఆదివారం గోరంట్ల, రెడ్డిపాలెం ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకున్న భవనాలను ఆయన పరిశీలించారు. సెట్‌బ్యాక్, రోడ్ల కొలతలు, ర్యాంప్‌లు, డ్రైన్లపై ఆక్రమణలను తనిఖీ చేశారు. తదుపరి అనుమతుల కోసం సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భవనాలు నిర్మాణ దశలోనే వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరిగేలా చూడాలని చెప్పారు. నిబంధనలు మీరితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి, నోటీసులు జారీ చేయాలన్నారు. రోడ్ల మీదకు ర్యాంప్‌లు, డ్రైన్ల ఆక్రమణలు లేకుండా చర్యలు

నూతన భవనాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. ప్రధానంగా సెట్ బ్యాక్ పోర్షన్‌లో ఏ విధమైన నిర్మాణాలూ చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. గ్రీనరీకి ప్లాన్‌లో చూపిన విధంగా ఉండాలన్నారు. వాచ్‌మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుంచి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్మెంట్ నిర్వాహకులే డ్రైనేజి లైన్ ను మేజర్ డ్రైన్ వరకు కనెక్ట్ చేసుకోవాలన్నారు. పర్యటనలో అసిస్టెంట్ సిటి ప్లానర్లు రెహ్మాన్, మల్లికార్జున, టిపిఎస్‌లు లక్ష్మణ స్వామి, సత్యనారాయణ, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

దిగుబడి అంచనాలకు పంట కోత ప్రయోగాలు

- జిల్లాలో ధాన్యం సగటు దిగుబడి 30 బస్తాలు
- 'ప్రజాశక్తి'తో ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేషశ్రీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో అన్ని రకాల పంటల దిగుబడులను అంచనా వేసేందుకు పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్నామని జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ అధికారి పి.శేషశ్రీ తెలిపారు. ప్రస్తుతం వరికోతలు అవుతున్నాయని, ముందుగానే తాము నిర్దేశించుకున్న ప్రదేశాల్లో పంటను కోసి దిగుబడి అంచనాలను రూపొందించి నివేదికలను ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. 'ప్రజాశక్తి ప్రతినిధి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు అంశాలు తెలియజేశారు.

జిల్లాలో వరి దిగుబడి అంచనా?

జిల్లాలో గత 15 రోజులుగా వరి సాగు చేసిన ప్రాంతాల్లో పంట కోత ప్రయోగాలు జరుగుతున్నాయి. మొత్తం విస్తీర్ణంలో ఐదు మీటర్ల చుట్టు కొలత విస్తీర్ణంలో పంటను గుర్తించి కోసి దిగుబడిని పరిశీలించి నమోదు చేస్తాం. జిల్లాలో ప్రస్తుతం సగటు దిగుబడి ఎకరాకు 30 నుంచి 32 బస్తాల వరకు వస్తుందని అంచనా ఉంది. గత ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన అధిక వర్షాల వల్ల ముందస్తుగా సాగు చేసిన ప్రాంతాల్లో దిగుబడి కొంత వరకు తగ్గిందని చెబుతున్నారు. ఇతర పంటలకు కూడా ఇదే రీతిలో పంట దిగుబడుల అంచనాకు ప్రయోగాలు కొనసాగుతాయి.

ఏయే ప్రాంతాల్లో కోత ప్రయోగాలు పూర్తయ్యాయి?

చేబ్రోలు, దుగ్గిరాల,పత్తిపాడు, తాడేపల్లి, తెనాలి, పెదకాకాని, కొల్లిపర, మంగళగిరి, మేడికొండూరు, కాకుమాను పొన్నూరు తదితర మండలాల్లో పూర్తి చేశాం. ఎక్కువ ప్రాంతాల్లో సగటు దిగుబడి 30 బస్తాల వరకు వస్తోందని అంచనా వేస్తున్నారు.

వ్యవసాయ భూముల సర్వే కొనసాగుతుందా?

జిల్లాలో వ్యవసాయ భూముల సర్వే కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఏప్రాంతంలో ఏ పంటలు పండుతాయి. రైతులు ఏయే పద్ధతుల్లో సాగు చేస్తున్నారు? వారికి అవసరమైన సదుపాయాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం పలు విధానపరమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఈ సర్వే నిర్వహిస్తోంది. సర్వేలో వచ్చిన అంశాల ఆధారంగా పాలనపరమైన ప్రణాళికలు రూపొందిస్తారు.

విజన్-2047లో డాక్యుమెంటన్ పూర్తయిందా?

స్వర్ణాంధ్ర విజన్ -2027 డాక్యుమెంటేషన్ రూపకల్పనకు గ్రామ, వార్డు స్థాయిలో ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం

చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై డాక్యుమెంటేషన నివేదిక జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి పంపారు. ప్రాధాన్యత రంగాల్లో వృద్ధి రేటు 15 శాతం ఐదేళ్లపాటు కొనసాగేలా 5 ఏళ్లకు వృద్ధి 100 శాతం దాటేనా ప్రణాళికలు రూపొందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈమేరకు క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయివరకు వృద్ధి రేటు పెంచేలా కార్యచరణ ప్రణాళికలు రూపొందించారు. వీటి అమలుకు రాష్ట్ర స్థాయిలో త్వరలో ప్రభుత్వం తగిన నిర్ణయాలు ప్రకటిస్తుంది.

రహదారులు, డ్రైన్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. నగరంలో 240 పనులకు గాను రూ.77.29 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. స్థానిక 46, 47 వ డివిజన్లో రూ.1.13 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివద్ధి పనులకు ఆదివారం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుతో కలిసి కేంద్ర మంత్రి పెమ్మసాని శంకుస్థాపన చేశారు. 46వ డివిజన్లోని నగరాలు ప్రాంతంలో రహదారికి ఇరువైపులా సీసీ డ్రైల నిర్మాణంతో పాటు రహదారి నిర్మాణం నిమిత్తం రూ. 45.69 లక్షలతో పనులు చేపట్టనున్నారు. 47వ డివిజన్లోని గోరంట్లలో గల కుమ్మరి బజారు ప్రాంతంలో సిసి డ్రైన్లు, రహదారుల నిర్మాణంకు రూ.1.13 కోట్ల అంచనాలతో చేపట్టనున్నామని మంత్రి తెలిపారు. గుంటూరు శివారు ప్రాంతాల్లో ప్రధాన సమస్య అయిన తాగునీటి సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే రామాంజనేయులతో పాటు లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, పత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి కొర్రపాటి నాగేశ్వరరావు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, స్థానిక కార్పొరేటర్ నూకవరపు బాలాజీ, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహ ఆవిష్కరణ

స్థానిక ఎన్‌జివో కాలనీలో ఆదివారం సాయంత్రం మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ విగ్రహాన్ని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, బూర్లరామాంజనేయులు హాజరు అయ్యారు. పేదల సంక్షేమం కోసం పలు పథకాలను రూపకల్పన చేసిన ఘనత ఎన్‌టిఆర్‌కు దక్కిందని పెమ్మసాని తెలిపారు. కూటమి నాయకులు కసుకుర్తి హనుమంతరావు, మద్దిరాల మ్యాని, వడ్రానం హరిబాబు,గళ్ళ రామచంద్రరావు,నిమ్మల శేషయ్య, రవి, శివ, శివాజీ, కొండలు, శ్రీధర్, వెంగళరావు, సుబ్బారావు, నల్లూరు శ్రీనివాస్, నాలి శ్రీనివాస్, మదమంచి శ్రీనివాస్, సాంబశివరావు, మంచారయ్య, దుర్గారావు, బాజీ రావు, వెంకటయ్య , ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కథల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు

బండికల్లు వెంకటేశ్వర్లు ఫౌండేషన్ నిర్వహించిన 8వ జాతీయస్థాయి కథల పోటీల్లో గెలుపొందిన వారికి ఆదివారం బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి నాసా, ఇస్రో మాజీ శాస్త్రవేత్త చందుసాంబశిరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ బండికల్లు వెంకటేశ్వర్లు ఫౌండేషన్ ఎనిమిదేళ్లుగా సాహిత్య, సాంస్కృతిక రంగాలకు సేవలందిస్తున్న వారిని ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. సీనియర్ కథారచయిత శిరంశెట్టి కాంతారావు మాట్లాడుతూ ఈ పోటీకి 184 కథలు అందాయని, అందరూ సామాజిక స్పృహ కలిగిన రచనలు చేశారన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ప్రముఖులకు స్ఫూర్తి పురస్కారాలతో సత్కరించారు. తాటికోల పద్మావతి, కోడే యామినీదేవి, అచ్చుల, డాక్టర్ జస్టిస్ వజ్రగిరి, రాసంశెట్టి నరసింహారావు, మిరియాల ప్రసాదరావు తదితరులు సత్కారం పొందారు. రోహిణీ వంజారి(హైదరాబాద్), గంగవరపు సునీత(చిలకలూరిపేట), విజయ శ్రీముఖి(వీరపనేని గూడెం), అజయ్‌కుమార్ (ఖమ్మం), కథల పోటీల్లో బహుమతులు అందుకున్నారు.

బహుమతులతో విజేతలు

కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బండికల్లు జమదగ్ని, బండికల్లు శ్యామ్‌ప్రసాద్, సన్యాశిరావు, ఉగ్గిరాల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు. చందూ సాంబశివరావును జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించారు.